# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 17 జూన్, 2026 | పేజీలు :08





## కంప్యూటర్ శిక్షణతో ఉపాధి అవకాశాలు

2





# ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### వైద్య సేవలు నూతన భవన నిర్మాణ పనులపై సమీక్ష

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** మెట్‌పల్లి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, పరిశుభ్రత పరిస్థితులు, సిబ్బంది హాజరు తదితర అంశాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. వార్డులు, ఔషధ నిల్వ గదులను తనిఖీ చేసి, అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఆసుపత్రికి వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో మరింత నమ్మకం పెంపొందేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న నూతన ఆసుపత్రి భవనాన్ని సందర్శించిన కలెక్టర్, పనుల నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆర్డీవో నరసింహారావు, జిల్లా ఆసుపత్రి కోఆర్డినేటర్ రామకృష్ణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ సాజిద్ అహ్మద్, ఎమ్మార్వో నీత, వైద్యులు మరియు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

**మెట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**
**– భూ భారతి దరఖాస్తులపై సమీక్ష**

మెట్‌పల్లి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూ భారతి పథకానికి సంబంధించిన పెండింగ్ దరఖాస్తులు, ఓటరు జాబితా సవరణ, సాదాబైనామా అంశాలపై సమీక్ష నిర్వహించారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను తక్షణమే పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మీసేవ

తరువాయి 2లో...

# టాస్క్‌ఫోర్స్ పోలీసుల మెరుపు దాడులు

### వేర్వేరు చోట్ల భారీ అక్రమ ఇసుక డంప్‌లు సీజ్
### 80 ట్రాక్టర్ల లోడుల ఇసుక స్వాధీనం
### అక్రమార్కులను వదిలిపెట్టేది లేదు: సిపి గౌష్ ఆలం

**ప్రజాపక్షం/కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా పరిధిలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా, నిల్వలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిఘా తీవ్రం చేశారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ వాసాల సతీష్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, కొత్తపల్లి మండల పరిధిలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భాగంగా కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రెండు వేర్వేరు ప్రాంతాలలో గుట్టుచప్పుడు కాకుండా నిల్వ ఉంచిన భారీ అక్రమ ఇసుక డంప్‌లను పోలీసులు కనుగొని, సీజ్ చేశారు. రాములపల్లి గ్రామ పరిధిలో నిర్వహించిన దాడిలో ఒక పెద్ద ఇసుక డంప్‌ను గుర్తించి, అందులోని సుమారు 50కు పైగా (50+) ట్రాక్టర్ల లోడుల అక్రమ ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. కొత్తపల్లి పరిధిలోని శాంతినగర్ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ స్కూల్ , జూనియర్ కాలేజ్ వెనుక భాగంలో గల లంబాడి రవి అనే వ్యక్తికి చెందిన కాంపౌండ్‌పై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. అక్కడ అక్రమంగా నిల్వ ఉంచిన మరో భారీ ఇసుక డంప్‌ను గుర్తించి, సుమారు 30కు పైగా (30+) ట్రాక్టర్ల లోడుల ఇసుకను సీజ్ చేశారు. ఈ దాడుల్లో దాదాపు 80కు పైగా ట్రాక్టర్ల లోడుల అక్రమ ఇసుక నిల్వలను టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసిన మొత్తం ఇసుకను తదుపరి చట్టపరమైన చర్యలు మరియు సమగ్ర విచారణ నిమిత్తం సంబంధిత కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు ఏసీపీ తెలిపారు.

**పోలీస్ కమిషనర్ హెచ్చరిక..**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా సహజ వనరులైన ఇసుకను అక్రమంగా తవ్వినా, నిల్వ ఉంచినా, రవాణా చేసినా కఠిన చర్యలు ఉంటాయని సీపీ గౌష్ ఆలం హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణాపై నిరంతరం నిఘా ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేయడంతో పాటు మైనింగ్ చట్టాల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

## మిషన్ మోడ్‌లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలి




జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

2

## కుస్లీలో ‘కార్డన్ అండ్ సర్చ్’



6

## పుట్టినరోజు నాడే యువకుడి మృతి





7



# ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ తనిఖీ

(మొదటిపేజీ తరువాయి)

సర్టిఫికెట్ల జారీ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం లేకుండా ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ఇంటి గణన పనులను అధికారులు, సిబ్బంది సమన్వయంతో సమర్ధవంతంగా నిర్వహించాలని ఆయన తెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం జరుగుతుందని, మొదటి విడత గణనను పొరపాట్లకు తావు లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి నివేదికలను సమయానికి సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నరసింహరావు, తహసీల్దార్ నీతా, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పోల్నెని రవీందర్ రావు వర్ధంతి

**ప్రజాపక్షం/జమ్మికుంట :** స్వర్గీయ పోల్నెని రవీందర్ రావు వర్ధంతి వేడుకలను జమ్మికుంట పట్టణ బిజేపి అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొలకాని రాజు, కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, ఆకుల రాజేందర్, జీడీ మల్లేశ్, టంగుటూరి రాజ్ కుమర్‌లు మాట్లాడుతూ జమ్మికుంట మండల బిజేపి అధ్యక్షులుగా 1997 కొనసాగిన స్వర్గీయ పోల్నెని రవీందర్ రావు సేవలు అమోఘమని కొనియాడారు. జమ్మికుంట గడ్డ నుంచి రవీందర్ రావుతో పాటు సమ్మిరెడ్డి దేశం కోసం బలిదానం అయ్యారని అలా ఎందరో త్యాగాలతో నేడు పార్టీ కేంద్రంలో మేజారిటీ రాష్ట్రాల్లో అధికారంలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు రాజేశ్ ఠాకూర్ జిల్లా పట్టమ పధాదికారులతో పాటు బూత్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# రూ.లక్ష బీమా చెక్కు అందజేత

**ప్రజాపక్షం/ధర్మపురి :** గాయత్రి బ్యాంక్ ధర్మపురి శాఖలో ఖాతాదారుడైన సర్ధా లక్ష్మణ్ గత సంవత్సరం జులై 17న బీర్పూర్ గ్రామ శివారులో జరిగిన రోడ్డుప్రమాదంలో మృతిచెందగా మృతుడి ఖాతాపై ఉన్న ప్రమాద బీమ ద్వారా ఆయన భార్య సర్ధా జమునకు రూ.లక్ష చెక్కును బ్యాంకు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ బింగె తిరుపతి, ధర్మపురి బ్రాంచి మేనేజర్ వొరుగుల మోహన్‌లు అందజేశారు.



# మిషన్ మోడ్‌లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/కరీంనగర్ :** ఎల్ఆర్ఎస్ కింద ఫీజులు చెల్లించిన దరఖాస్తుదారులకు 100 శాతం ప్రొసీడింగ్స్‌ను సత్వరమే అందించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియను మిషన్ మోడ్‌లో వేగవంతంగా పూర్తి చేయాలని, ఎలాంటి జాప్యానికి ఆస్కారం ఇవ్వొద్దని స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎల్ఆర్ఎస్ అమలు ప్రక్రియ పురోగతిపై మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు అందిన దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించిన దరఖాస్తులు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్, పెండింగ్‌కు గల కారణాలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఫీజులు చెల్లించిన ప్రతి దరఖాస్తుదారుకు ఆలస్యం లేకుండా ప్రొసీడింగ్స్ అందించాలని, ఎల్ఆర్ఎస్ పథకంపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతివారం ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష నిర్వహిస్తానని పేర్కొన్నారు. వేగవంతంగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**వర్షాకాలానికి ముందస్తు సన్నద్ధత తప్పనిసరి**

రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. పారిశుద్ధ్య వాహనాలు, ఫాగింగ్ యంత్రాలు, ఆయిల్ బాల్స్ తదితర అవసరమైన సామగ్రిని ముందుగానే సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. విపత్తు నిర్వహణ బృందాలను ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంచి, భారీ వర్షాల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, పారిశుద్ధ్య చర్యలను మరింత ముమ్మరం చేయాలని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అశ్విని తానాజీ వాకడే, ప్రఫుల్ దేశాయ్, స్వామి, బషీర్, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ శిక్షణతో ఉపాధి అవకాశాలు

### మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** కంప్యూటర్ శిక్షణతో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ అన్నారు. వాల్మీకి ఆవాసం సేవా భారతి ద్వారా నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన విద్యార్థులకు మంగళవారం వాల్మీకి ఆవాసంలో జరిగిన కార్యక్రమంలో సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ సేవా భారతి ఆధ్వర్యంలో జగిత్యాలలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసం గత 32 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుపేద విద్యార్థులకు ఉచితంగా వసతి, భోజనం, విద్యా సౌకర్యాలను అందిస్తూ గొప్ప సేవ చేస్తోందన్నారు. చదువుతో పాటు విద్యార్థుల్లో క్రమశిక్షణ, మంచి నడవడి, దేశభక్తి, నైతిక విలువలను పెంపొందించడం హర్షనీయమన్నారు. గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు శిక్షణ, కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రధాన వక్తగా విచ్చేసిన తపస్ రాష్ట్ర కార్యదర్శి బోనగిరి దేవయ్య మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ అనుబంధ సేవా భారతి ద్వారా దేశంలో సుమారు 1,75,000 సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత సమాజంలో వస్తున్న ఆధునిక మార్పులకు అనుగుణంగా తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని, సేవాభావాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త కోటగిరి సంజయ్, సంతోష్, కౌన్సిలర్ ప్రశాంత రావు, సేవా భారతి జిల్లా అధ్యక్షులు ఎస్పి సుబ్రహ్మణ్యం, ఆవాస కార్యదర్శి మదన్మోహన్‌రావు, ఆవాస కోశాధికారి సిరిపురం శ్రీనివాస్, కైలాసం కమిటీ సభ్యులు బెజ్జంకి సంపూర్ణ చారి,చిత్తారి మధుకర్, గౌరిశెట్టి హరీష్, అశోక్ రావు, డాక్టర్ ధనుంజయ, బొమ్మెర సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల రవాణా వాహనాలపై ప్రత్యేక తనిఖీ డ్రైవ్

### నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు
### కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం



**ప్రజాపక్షం/కరీంనగర్ :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పాఠశాల విద్యార్థుల రవాణా వాహనాల భద్రతపై పోలీస్, మరియు రోడ్డు రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల రవాణాలో నిమగ్నమైన వాహనాల డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలు, మోటారు వాహన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ తనిఖీలలో భాగంగా, ఫిట్‌నెస్ లేని 17 స్కూల్ బస్సులు మరియు 50 ఆటోలను సీజ్ చేయడం జరిగింది. అలాగే, సరైన పత్రాలు (రిజిస్ట్రేషన్, పర్మిట్, ఇన్సూరెన్స్) లేని 64 వాహనాలపై, యూనిఫాం ధరించని 13 మంది డ్రైవర్లపై, నంబర్ ప్లేట్ లేని వాహనం మరియు ఓవర్‌లోడింగ్‌తో నడుపుతున్న 9 వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకున్నాము. మొత్తంగా 87 వాహనాలపై ఉల్లంఘనలు నమోదు చేశాము. ప్రతి చిన్నారి భద్రత మనందరి బాధ్యత. పాఠశాల వాహనాల డ్రైవర్లు నిబంధనలను అతిక్రమిస్తే సహించేది లేదు. వాహనాలకు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే ఫిట్‌నెస్ మరియు ఇతర పత్రాలు ఉండాలి. వేగ నియంత్రణ పాటిస్తూ, మొబైల్ ఫోన్ వినియోగం లేదా మద్యం సేవించి వాహనాల్ని నడపడం వంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాము, అని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు యాదగిరిస్వామి, వెంకటస్వామి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి.కవిత, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అంజయ్య ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేటు స్కూల్‌ల ఫీజుల దోపిడీ అరికట్టాలి

### ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్ గౌడ్




**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** ప్రైవేటు స్కూల్‌ల ఫీజుల దోపిడి అరికట్టాలని, విద్యను వ్యాపారం చేయవద్దని విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల ఫీజుల దోపడీకి అడ్డుకట్ట లేకుండా పోయిందని, అధిక ఫీజుల నియంత్రించాల్సిన అధికారులు ప్రైవేటు యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. మండల కేంద్రంలో నర్సరీకి 40వేల ఫీజును వసూలు చేస్తున్నారని, పాఠ్యపుస్తకాలు, టై బెల్టు అమ్మకాల పేరిట విద్యను వ్యాపారం చేస్తూ అధిక దోపిడీకి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మండల విద్యాధికారి కార్యాలయంకు కూతవేటు దూరంలో బుక్స్ అమ్మకాలు జరిగాయని, విద్యార్థి నాయకులు వచ్చి ధర్నా చేసే వరకు విద్యాశాఖ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని, ఇప్పటికైనా మండలంలో ప్రైవేటు పాఠశాలల ఫీజులు, బుక్కుల అమ్మకాలపై దృష్టి సారించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో విద్యార్థుల పక్షాన వారి హక్కుల కోసమై రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అవసరమైతే డిఇఒ ఆఫీసులను ముట్టడిస్తామని హెచ్చరించారు. వారి వెంట ఎఐఎస్ఎఫ్ సహాయ కార్యదర్శి సంకె వంశీ ఉన్నారు.

# సుభాష్‌నగర్ స్కూల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



**ప్రజాపక్షం/కరీంనగర్ :** కరీంనగర్ నగరంలోని సుభాష్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ అశ్విని తానాజీ వాకడే సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో చేపట్టిన సన్నద్ధత కార్యక్రమాలను పరిశీలించారు. తరగతి గదులు, వంటశాల, మధ్యాహ్న భోజన వంటగది, పాఠశాల ప్రాంగణం, మంచినీటి ట్యాంకులు, ఆట స్థలం తదితర మౌలిక సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తరగతి గదులను సందర్శించిన డాక్టర్ అశ్విని తానాజీ వాకడే విద్యార్థుల అభ్యసన స్థాయిలను పరిశీలిస్తూ రీడింగ్, రైటింగ్, అర్థమెటిక్ నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు చక్కటి చేతిరాత అలవాటు చేయడంతో పాటు వివిధ సబ్జెక్టుల్లో ప్రాథమిక భావనలపై బలోపేతమైన శిక్షణ అందించాలని ఆదేశించారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు, ఇతర అవసరాలపై వివరాలను తెలియజేయాలని ప్రధానోపాధ్యాయులను ఆమె కోరారు. మధ్యాహ్న భోజన పథకం అమలు, పాఠ్యపుస్తకాల పంపిణీ, పాఠశాల సన్నద్ధత కార్యక్రమాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, మరిన్ని మెరుగుదలల కోసం పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రశాంత్ రెడ్డి, సమగ్ర శిక్ష జిల్లా కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యాంటీ డ్రగ్స్ 3కె రన్‌కు ప్రజలు భారీగా తరలిరావాలి

### చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** మాదక ద్రవ్యాల నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలు అత్యంత అవసరమని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ద్వారా నిర్వహించనున్న “యాంటీ డ్రగ్స్ 3కే రన్” కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను చైర్ పర్సన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ డ్రగ్స్ వ్యతిరేకంగా ఐఎంఏ చేపడుతున్న ఈ



సామాజిక కార్యక్రమాన్ని అభినందించారు. మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును దెబ్బతీస్తోందని,ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఐఎంఏ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో జూన్ 26, 2026న ఉదయం 6 గంటలకు నిర్వహించనున్న యాంటీ డ్రగ్స్ 3కే రన్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, పట్టణ ప్రజలు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చైర్‌పర్సన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ జగిత్యాల శాఖ అధ్యక్షుడు డా.జి. హేమంత్, గౌరవ కార్యదర్శి డా.ఎ.శ్రీనివాస రెడ్డి, కౌన్సిలర్లు క్యాదసు నవీన్, మానపురి పవిత్ర మహేష్, సుంకేటి మమత రామకృష్ణ రెడ్డి, సిరికొండ వరలక్ష్మి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రోడ్డు గుంతను పూడ్చిన వాకింగ్ సభ్యులు

అధికారులు ఎక్కడ?

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం నుంచి గోదూరు వెళ్లే రహదారిపై బాదనకుర్తి భూమన్న తోట సమీపంలో ఏర్పడిన భారీ గుంత ప్రమాదాలకు నిలయంగా మారడంతో స్థానిక వాకింగ్ సభ్యులు స్వచ్ఛందంగా శ్రమదానం చేసి గుంతను తాత్కాలికంగా మట్టితో పూడ్చారు.ప్రతిరోజూ ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నా సంబంధిత ఆర్ అండ్ బీ శాఖ అధికారులు స్పందించకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత అధికారులదే కానీ, గుంతలు పూడ్చాల్సిన పరిస్థితి ప్రజలకు రావడం దురదృష్టకరమని వాకింగ్ సభ్యులు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బీ శాఖ అధికారులు వెంటనే శాశ్వత మరమ్మత్తులు చేపట్టి ప్రమాదాలను నివారించాలని డిమాండ్ చేశారు.ఈ శ్రమదాన కార్యక్రమంలో నందగిరి రాజేంద్రప్రసాద్, దాసరి రాములు, లక్ష్మణ్, గంటా శ్రీనివాసరావు, పోలకొండ శ్యామ్, పోలపెల్లి భూమేశ్వర్,చంద్ర ప్రకాష్, రమణ, అల్లాడి కృష్ణ, ఎల్ది శ్రీనివాస్, రవి పంతులు, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/ధర్మపురి :** పట్టణ అభివృద్ధిలో భాగంగా పురపాలక పరిధిలోని 12వ వార్డులో రూ.30 లక్షల నిధులతో మంజూరు అయిన నూతన సీసీ రోడ్డు,డ్రైనేజీ పనులను మంగళవారం మున్సిపల్ చైర్పర్సన్ వేముల నాగలక్ష్మి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నాగలక్ష్మి మాట్లాడుతూ ధర్మపురి పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. బల్దియా పరిధిలోని 15 వార్డుల్లో ప్రాధాన్యతా క్రమంలో ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులను చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ చుక్క సంధ్య భీంరాజ్, కౌన్సిలర్లు సంగి ఆనంద్, చీపిరిశెట్టి రాజేష్, జింజూరుకాని సువర్ణ,కో ఆప్షన్ సభ్యులు గరిగె అరుణ, సుల్తానా, శ్రీ లక్ష్మి నృసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ జక్కు రవీందర్, ఏఎంసి డైరెక్టర్ ఎండీ. రఫియోద్దీన్,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## నిర్మించి నిరుపయోగంగా వదిలేశారు

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** గత ప్రభుత్వ హయాంలో మండలంలోని సాతారం గ్రామంలో 20 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించగా కొన్ని మాత్రమే ఉపయోగంలో ఉన్నాయని మరికొన్ని నిరుపయోగంగా ఉన్నాయని వాటిని ఇల్లు లేని నిరుపేదలకు కేటాయించాలని కోరుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్న గ్రామస్తులు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి మంగళవారం వినతి పత్రాన్ని అందించారు. 20 డబల్ బెడ్ రూమ్ లకు గాను 12 ఇండ్లలో మాత్రమే నిర్వాసితులు ఉంటునాన్నరని మిగతా 8 లేకపోతే గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలైన వారికి కేటాయించాలని ఇచ్చిన వినతి కోరారు.ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ నిర్వాసితులు ఉన్నారు.

# యూరియా బుకింగ్‌కు ఫెర్టిలైజర్ యాప్ ప్రారంభం

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కొత్త విధానం అమలు

**ప్రజాపక్షం/మెట్టుపల్లి :** మెట్టుపల్లి మండల రైతులకు యూరియా ఎరువును సకాలంలో, పారదర్శకంగా అందించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ ప్రక్రియను రేపటి నుండి ప్రారంభిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ విధానం ద్వారా రైతులు ముందస్తుగా యూరియా బుక్ చేసుకుని తమకు కేటాయించిన కేంద్రంలో సులభంగా కొనుగోలు చేసుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం మెట్టుపల్లి మండలంలో 14,843 యూరియా సంచులు అందుబాటులో ఉన్నాయని, రైతులకు అవసరమైన మేరకు ఎరువు సరఫరా చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వ్యవసాయ శాఖ తెలిపింది. యూరియా పంపిణీని రైతుల సాగు విస్తీర్ణానికి అనుగుణంగా దశలవారీగా నిర్వహించనున్నారు. ప్రతి విడతకు మధ్య 15 రోజుల వ్యవధి ఉండనుంది.1 ఎకరం వరకు ఉన్న రైతులకు – 1 విడత1 నుండి 3 ఎకరాల వరకు – 2 విడతలు3 నుండి 5 ఎకరాల వరకు – 3 విడతలు5 ఎకరాలకు పైబడిన రైతులకు – 4 విడతలుయూరియా బుకింగ్ విధానంరైతులు తమ మొబైల్ ఫోన్లో గూగుల్ ప్లే స్టోర్ ద్వారా ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ఇన్స్టాల్ చేసుకుని లాగిన్ కావాలి. బుకింగ్ పూర్తయిన వెంటనే రైతులకు బుకింగ్ ఐడీ జారీ అవుతుంది. ఆ ఐడీ ఆధారంగా గుర్తించిన ఎరువుల విక్రయ కేంద్రాల్లో యూరియాను పొందవచ్చు.యాప్ వినియోగంపై సందేహాలు ఉన్న రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారులు,సిబ్బంది, సొసైటీ సిబ్బంది మరియు డీలర్లు అవసరమైన సహాయం అందిస్తారని అధికారులు తెలిపారు.

# రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ స్కూల్స్‌కి ఎంపికైన బ్లూబెల్స్ విద్యార్థులు

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :** కరీంనగర్ హనుమాన్‌నగర్ లోని బ్లూబెల్స్ హైస్కూల్ విద్యార్థులు క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ స్కూల్స్‌లో సీట్లు సాధించడం పట్ల పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపింది. పాఠశాలకు చెందిన జి.మోక్షిత కరీంనగర్ రీజనల్ స్పోర్ట్స్ స్కూల్క్ ఎంపిక కాగా ఎం.వేదాన్ష్ హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అండ్ చైర్మన్ జంగ సునీత మనోహర్ రెడ్డి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యా రంగంతో పాటు క్రీడా రంగంలోనూ రాణిస్తూ తమ ప్రతిభను చాటుకోవడం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు.



భవిష్యత్‌లో మరింత మంది విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ఎల్లమ్మ దేవాలయానికి రూ.76,820 ఆదాయం

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామ శ్రీ ఎల్లమ్మ దేవాలయంలో బుధవారం నిర్వహించిన వివిధ సేవలు, హుండీ ఆదాయాల ద్వారా మొత్తం రూ.76,820 ఆదాయం సమకూరింది.దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన లెక్కింపులో వివిధ సేవా టికెట్ల ద్వారా రూ.67,700, హుండీ ద్వారా రూ.9,120 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ జగిత్యాల డివిజన్ పరిశీలకులు ఎం. రాజా మొగిలి, డిప్యూటేషన్ సిబ్బంది కల్వకుంట్ల అనిల్ రావు, కూకట్ల రాజేందర్, గుంటుక శివకేశవ్, మైత లక్ష్మి పాల్గొన్నారు. భక్తులకు, ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా




మెట్‌పల్లి పోలీసులు పర్యవేక్షణ చేపట్టారు.అమ్మవారికి మొక్కులు చెల్లించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు దేవాలయ కార్యనిర్వహణ అధికారి కే. కాంతారెడ్డి తెలిపారు.

# ఇంటర్ క్లాసులు నిర్వహిస్తున్న ఆకాశ్, బన్సల్ అకాడమీలను సీజ్ చేయాలి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నునవత్ శ్రీనివాస్ నాయక్

**ప్రజాపక్షం / కరీంనగర్ :** కరీంనగర్ నగరంలో అకాడమీల పేరుతో నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా ఇంటర్ అడ్మిషన్లు, తరగతులు నిర్వహిస్తున్న ఆకాశ్, బన్సల్ అకాడమీలనపై తనిఖీలు చేపట్టి సీజ్ చేయడంతో పాటు గ్రావిటీ, రేసోనెన్స్ ఐఐటీ, నీట్ అకడామీల ఫీజుల దోపిడి అరికట్టాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఏవో సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నునావత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో ఆకాశ్, బన్సల్, గ్రావిటీ, రేసోనేన్స్ సంస్థలు ఐఐటీ, నీట్ అకాడమీ అంటూ బయట బోర్డు పెట్టుకొని లోపల నిబంధనలకు విరుద్దంగా ఇంటర్ అడ్మిషన్లు తరగతులు నిర్వహిస్తున్నారని ఇంటర్మీడియట్ విద్యాధికారుల ఇష్టారాజ్యం వల్ల పలు కళాశాలలవారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఆకాశ్, బన్సల్ అకాడమీ ఇక్కడ ఇంటర్ అడ్మిషన్లు తీసుకొని వేరే కళాశా



లల్లో ఇంటర్ పరీక్ష ఫీజు కట్టే యత్నం చేస్తున్నారని గ్రావిటీ, రేసోనెన్స్ అకాడమీలో వేలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ ఇంటర్ తరగతులు నిర్వహిస్తున్న ఆయా అకాడమీలపై తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్దంగా నడుచుకుంటే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు అరుణ్, బోయిని విష్ణు పాల్గొన్నారు.

## యూరియా యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/ధర్మపురి :** యూరియా, ఎరువును రైతులకు సకాలంలో అందించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 17 బుధవారం నుండి ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ ప్రక్రియ ప్రారంభం కానుందని, రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ధర్మపురి మండల వ్యవసాయ అధికారి మండల రాజ్ కుమార్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ విధానం ద్వారా రైతులు ముందస్తుగా యూరియాను బుక్ చేసుకుని కేటాయించిన కేంద్రంలో సులభంగా కొనుగోలు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ధర్మపురి మండలంలో 7279 యూరియా సంచులు అందుబాటులో ఉన్నాయని, రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన మేరకు యూరియా సరఫరా చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఏఓ రాజ్ కుమార్ చెప్పారు. బుకింగ్ చేసిన రైతులు గుర్తించిన ఎరువుల విక్రయ కేంద్రాల ద్వారా యూరియాను కొనుగోలు చేసుకోవాలని పేర్కొన్నారు. యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నందున రైతులెవరూ ఆందోళన చెందవద్దని, అవసరం మేరకు మాత్రమే బుకింగ్ చేసుకోవాలని బ్లాక్ మార్కెట్ లేదా అనధికార కొనుగోళ్ళకు పాల్పడవద్దని తెలిపారు. యాప్‌కు సంబంధించిన సాంకేతిక సహాయం అవసరమైతే టోల్ ఫ్రీ నంబర్ 18001237157 ను ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు సంప్రదించాలని వ్యవసాయాధికారి రాజ్ కుమార్ తెలిపారు.

## నిరుపేదలకు అండగా నిలుస్తున్న ఎన్‌ఆర్‌ఐ తోట సత్యం

**ప్రజాపక్షం / రామడుగు :** ఆర్థికంగా చితికిపోయి అనారోగ్యంతో బాధపడుతున్న మండల కేంద్రానికి చెందిన పది మంది నిరుపేదలకు తల 5 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించి తన మానవతా ధృక్పధాన్ని మరోసారి చాటుకున్నారు ఎన్నారై తోట సత్యం. గ్రామానికి చెందిన పలువురు వివిధ రకాల ఆర్థిక, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని గ్రామానికి చెందిన వార్డు సభ్యులు చందా అనిల్, సముద్రాల శ్రీనివాస్, కర్ణ శ్రీనివాస్, రామడుగు అశోక్‌లు కలిసి బాధితుల సమస్యలను ఎన్నారై తోట సత్యం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆయన తన గ్రామానికి చెందిన నిరుపేదలకు సహాయం చేయాడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానంటూ వెంటనే రూ.50 వేలు బాధిత కుటుంబాలకు అందజేశారు. దీంతో ఎన్నారై తోట సత్యం అందిస్తున్న సేవకు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

## 16వ వార్డులో కల్వర్టు పనులకు శ్రీకారం

ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** మెట్‌పల్లి పట్టణంలోని 16వ వార్డులో కల్వర్టు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి బుధవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో వరద నీటి సమస్యలు తలెత్తకుండా కల్వర్టు పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి మున్సిపాలిటీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. వార్డు కౌన్సిలర్ అరిసె వనజ మురళి మాట్లాడుతూ, వర్షాకాలంలో మురికి నీరు రోడ్లపై ప్రవహించకుండా ముందస్తు చర్యల్లో భాగంగా కల్వర్టు నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. వార్డులో ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, ఆర్యవైశ్య సం ఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు, కౌన్సిలర్లు అరికెల రాకేష్ అనూష, డి.ఈ. నాగేశ్వర్ రావు,దొంతుల శ్రీనివాస్, గుండ లవ కుమార్, మ్యాకల ఆనంద్, వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## నృసింహుడి సన్నిధిలో సామూహిక అక్షరాభ్యాసం

**ప్రజాపక్షం/ధర్మపురి :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహస్వామి సన్నిదిలో మంగళవారం పట్టణంలోని అంగన్వాడీ కేంద్రాల పిల్లలతో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన జగిత్యాల జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ పిల్లలతో అక్షర స్వీకారం చేయించారు. అనంతరం స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్, సీడీపీఓ వాణిశ్రీ, ఏసీడీపీఓ మౌనిక, సూపర్వైజర్ స్వప్న, మున్సిపల్ కౌన్సిలర్లు సంగి ఆనంద్, చీపిరిశెట్టి రాజేష్, పవన్, జక్కు పద్మ, సువర్ణ, నాగలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో కొనసాగుతున్న సమ్మె

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : అందరి సహకారంతోమార్బుల్, టైల్స్ అండ్ గ్రానైట్ యూనియన్ చేపట్టిన బంద్ విజయవం తంగా కొనసాగుతోందని యూనియన్ అధ్యక్షులు కల్లేపల్లి రవి తెలిపారు. మంగళ వారం యూనియన్ కార్యాలయంలో నాయకులతో కలిసి మాట్లాడుతూ ఈనెల 10న ప్రారంభమై 20 వరకు కొనసాగనున్న బంద్‌ను ప్రశాంతంగా నిర్వహిస్తున్నామ న్నారు. బంద్ కొనసాగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా బంద్ కు సహకరిస్తున్న మేస్త్రీలు, ఇంటి యజమా నులు, బిల్డర్లకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఇదే స్ఫూర్తితో రా బోయే మరో 4 రోజుల పాటు అందరూ స హకరించి బంద్‌ను విజయవంతం చేయా లని రవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కల్లేపల్లి మోహన్, తిరుమల్, గద్దం మ ధు, రవీందర్ రావు, పప్పు,రాజేష్, లోకే ష్, రమేష్, శ్రీనివాస్, సదయ్య, రవీందర్, శ్రీ శైలం, మనీష్, సురేష్, సతీష్ పాల్గొన్నా రు.

## రాఘవపట్నంలో ఎల్లమ్మ బోనాలు

ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్ల పల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ తల్లికి మహిళలు బోనాలు తీసి మంగళవారం మొ క్కులు చెల్లించుకున్నారు. గౌడ కులస్థులు బోనాలతో ఊరేగింపుగా డప్పు చప్పుళ్లతో ఆల యంకు వెళ్లి ఎల్లమ్మకు బోనం సమర్పించు కొని ఒడి బియ్యం పోసి మొక్కులు సమర్పిం చుకున్నారు. వర్షాలు సమృద్ధి గా కురియా లని పంటలు బాగా పండాలని వేడుకున్నా రు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ , గౌడ సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్, ఉపాధ్యక్షుడు తిరుపతి గౌడ్, మాజీ సర్పంచ్ తిరుపతి గౌడ్, మాజీ ఎంపీ టీసీ రాజేందర్ గౌడ్, డైరెక్టర్లు శంకరయ్య గౌడ్, దేవేందర్ గౌడ్,రాజన్న గౌడ్,నరేష్ , వెంకటేష్, జనార్ధన్ గౌడ్, నాయకులు అంజ య్య గౌడ్, మహేష్ గౌడ్, శంకరయ్య గౌడ్, నారాయణ గౌడ్, గంగరాజం గౌడ్,తదిత రులు పాల్గొన్నారు.

## స్వతంత్ర మైక్రో ఫైనాన్స్ కంపెనీలో ఉద్యోగాల భర్తీకి జాబ్ మేళా

### జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్



ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : జిల్లాలోని నిరుద్యోగ యువకులకు స్వతంత్రం మైక్రో ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యో గాలు కల్పించుటకు ఈ నెల 19 శుక్ర వారం రోజున జిల్లా ఉపాధి కార్యాల యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు.స్వతంత్ర మైక్రో ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ లో మొత్తం 40 ఫీల్డ్ ఆఫీ సర్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. 10వ తర గతి ఉత్తీర్ణతతో బైకు, డ్రైవింగ్ లైసెన్స్ గల అభ్యర్థులు అర్హు లని, వయస్సు 18 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండా లని అన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ.14 వేల నుండి రూ.15 వేల వరకు వేతనం, 6 వేల వరకు ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లు, ఎంపికైన అభ్యర్థులు సుల్తానా బాద్ చెన్నూరు మంథని జగిత్యాల మెట్పల్లి నిర్మల్ భూపాల్ పల్లి లక్ష్మీ పేట ప్రాంతాలలో విధులు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు.ఆసక్తి ఉన్నవారు జూన్ 19న ఉదయం 11 గంటలకు సర్టిఫికేట్స్ జిరాక్స్ కాపీలు, అప్‌డేటెడ్ బయోడే టా/రెజ్యూమే, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో పాటు అనుభవం ఉంటే ఎక్స్‌పీరియన్స్ లెటర్ తీసుకొని రూమ్ నెంబర్ 233, మొదటి అంతస్తు, జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం పెద్దపల్లిలో హాజరై తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిని నియమించాలి

### అధికారులకు ఉప సర్పంచ్ రాకేష్ విజ్ఞప్తి

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి వెంటనే పూర్తి స్థాయి గ్రామ పంచాయతీ కార్యదర్శిని నియమించాలని ఉప సర్పంచ్ దొంతుల రాకేష్ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 6వ తేదీన నిర్వహించిన గ్రామసభకు గత కొన్ని నెలలుగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న కార్యదర్శి లక్ష్మణ్ బాబు హాజరు కాలేదని తెలిపారు. దీనిపై తాను ఎంపీడీవో సురే ష్‌ను వివరణ కోరగా,సర్పంచ్ నుంచి వచ్చిన కొన్ని అభ్యం తరాల వల్లే ఆయన రాలేదని పేర్కొన్నట్లు చెప్పారు.అనం తరం ఈ నెల 7వ తేదీ నుంచి కార్యదర్శి లక్ష్మణ్ బాబు ముత్తారం ఎంపీడీవో కార్యాలయానికే హాజరవుతూ, మచ్చుపేట గ్రామ పంచాయతీ విధులకు దూరంగా ఉంటు న్నారని వివరించారు. ప్రస్తుతం గ్రామంలో కార్యదర్శి లేక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవే దన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఇండ్ల నిర్మాణ అనుమతు లు, కొత్త పెన్షన్ల దరఖాస్తులు, కరెంట్ మీటర్ల దరఖాస్తు లతో పాటు ఇతర ప్రభుత్వ సేవలు పూర్తిగా నిలిచిపోయా యని పేర్కొన్నారు. గ్రామ ప్రజల అవసరాలు, ఇబ్బందుల ను దృష్టిలో ఉంచుకుని సంబంధిత ఉన్నతాధికారులు వెం టనే స్పందించాలని డిమాండ్ చేశారు. మచ్చుపేట గ్రామా నికి తక్షణమే శాశ్వత పంచాయతీ కార్యదర్శిని ని య మించి, నిలిచిపోయిన ప్రభుత్వ సేవలను ప్రజలకు అందు బాటులోకి తీసుకురావాలని ఉప సర్పంచ్ రాకేష్ కోరారు.

## శాత్రాజ్ పల్లి గిరిజన గ్రామంపై పాలకుల పట్టింపు ఏది?

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండ లంలోని పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల శాత్రా జ్‌పల్లి గిరిజన పల్లె అభివృద్ధికి ఆమడ దూరంలో కొట్టుమి ట్టాడుతోంది. ఎన్నికలు వస్తే తప్ప తమ గ్రామం వైపు చూసే నాథుడే లేడని ఆ గ్రామ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం రాజకీయ నాయ కులు, పాలకులు గ్రామానికి క్యూ కడతారని, రంగురం గుల హామీలు గుప్పిస్తారని స్థానికులు వాపోతున్నారు. తీరా ఎన్నికలు ముగిసి గెలిచిన తర్వాత మాత్రం ఏ ఒక్కరూ ఈ గిరిజన పల్లె ముఖం కూడా చూడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాలకుల నిర్లక్ష్యం వల్ల గ్రామంలో కనీస మౌలిక వసతులు కరువయ్యా యని,నిత్యం సమస్యలతో తాము నానా అవస్థలు పడుతు న్నామని గిరిజనులు ఆవేదన చెందుతున్నారు. ముఖ్యంగా



నిరుపేదలైన గిరిజన కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహాలు ఒక్కటి కూడా మంజూరు కాలేదని ఇక్కడి కుటుంబాలు తీవ్ర నిరాశ చెందుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు, సంబం ధిత అధికారులు తక్షణమే స్పందించి శాత్రాజ్ పల్లి గిరిజన గ్రామంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతు న్నారు.గ్రామ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించి, అర్హు లకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించి తమకు న్యాయం చేయా లని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని జిల్లెలపల్లి, ఖమ్మంపల్లి గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాల్లో మంగ ళవారం నిర్వహించిన అమ్మ మాట అంగన్వాడి బాట



కార్యక్రమాలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా గ్రామ సర్పంచ్ గద్దం రాజేశం, నక్క రాజేశ్వరి రాజయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్వైజర్ స్వప్న, వార్డు సభ్యురాలితో కలిసి సర్పంచులు అంగన్వాడి కేంద్రంలో అందుతున్న సేవలపై సమీక్షించారు. చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడి, పిల్లల ఆరోగ్యం, పౌష్టికాహారం అంగన్‌వాడీ కేంద్రం పని తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు రేవతి, అంగన్‌వాడీ టీచర్లు, సిపి సుమలతతో పాటు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శృతి, వివో అధ్యక్షురాలు సుమలత, మౌనిక, రమాదేవి, తిరుప తమ్మ,తిరుమల,ఆశ వర్కర్ సరిత తోపాటు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచిత శిక్షణ

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : పెద్దపల్లి జిల్లాలోని 2024–25, 2025–26విద్యా సంవత్సరంలో ఎంపిసి, బైపిసిలో ఇంటర్మీడి యట్ పూర్తి చేసిన విద్యార్థులు గ్రాన్యూల్ ఇండియా లిమిటెడ్ హైద రాబాద్ వారు నిర్వహించే 3 నెలల శిక్షణకు ఎంపిక అయిన వారికి నెలకు రూ.15 వేలు స్టైఫండ్ చెల్లిస్తారు. శిక్షణ కాలంలో వసతి కల్పి స్తారు. తరువాత టాటా ఇన్‌స్టిట్యూట్ వారి సంస్థలో ఫార్మసీ గ్రాడ్యు యేషన్ డిగ్రీలో ప్రవేశం ఇచ్చి సెమిస్టర్‌లో నెలకు రూ.30 వేలు ఫీజు కూడా వారే చెల్లించి, హాస్టల్ వసతి కల్పిస్తారు. కోర్స్ పూర్తి అయిన వారికి ఉద్యోగ అవకాశం కల్పిస్తారు. ఆసక్తి గల విద్యార్థులు దీనికి సంబంధించిన వివరాలకు ఈ నెల 20వ తేదీలోపు పెద్దపల్లి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని కల్పనను కలెక్టరేట్ కార్యాలయం లోని ఇంటర్మీడియట్ అధికారి కార్యాలయంలో సంప్రదించగలరు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### సర్పంచ్ కొలపాక రాధ రాజు

ప్రజాపక్షం / సారంగాపూర్ : జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం సీజనల్ కేసులను ఏమాత్రం తేలికగా తీసుకోవద్దని, ప్రజా ఆరోగ్య పరిరక్షణలో ఎలాంటి రాజీ లేకుండా పని చేయాలని సర్పంచ్ కోల పాక రాధ రాజు అధికారులను ఆదేశించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు నివారణ, పరిసరాల శుభ్రత, శుభ్ర మైన తాగునీరు, చెత్త గురించి, పూల కుండీలు, కొబ్బరి బోండాలు, కొబ్బరి చిప్పలు, కుమ్మరి కుండలు, దోమల నివారణకు తగు జాగ్ర త్తలు తీసుకోవాల్సిందిగా సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతి, బి.సంపూర్ణ, ఎంఎల్‌హె చ్‌పి జి. నిర్మల, ఎంపిహెచ్‌డబ్ల్యు ఎ. అరుణ, ఎంపిహెచ్‌డబ్ల్యు వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## అమ్మ మాట -అంగన్వాడీ బాట కార్యక్రమం



ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్ల పల్లి మండలం ఇబ్రహీం నగర్ సెక్టర్ పరిధి లోని భీమ్ రాజు పల్లె ,గొల్లపల్లి సెక్టర్ పరిధి లోని తిరుమలాపూర్ (పిడి)గ్రామంలోని అంగ న్వాడి కేంద్రాల్లో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.సూపర్వైజర్ జ్యోతి ,సర్పంచ్ కాసె అంజలి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా రెండున్నర సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల వ యసు గల చిన్నారులను అంగన్వాడి కేం ద్రాల్లో చేర్పించాలని అవగాహన కల్పించారు .అంగన్వాడి కేంద్రాల ప్రాముఖ్యతను వివరి స్తూ, మూడేళ్లు నిండిన ప్రతి చిన్నారిని అంగ న్వాడీలో చేర్పిద్దామని పిల్లల భవిష్యత్తుకు అం గన్వాడే తొలి అడుగు వంటి నినాదాలతో అవ గాహన ర్యాలీ నిర్వహించారు .చిన్నారుల మానసిక ,శారీరక , మేధో భాష వికాశానికి అంగన్వాడి కేంద్రాలు ఎంతో ఉపయోగపడతా యని తల్లిదండ్రులకు వివరించారు. అంగన్వా డి కేంద్రాల్లో చిన్నారులకు విద్యతో పాటు ఆటలు పాటలతో రకరకాల వస్తువులతో పిల్ల లు నేర్చుకునేలా ఏర్పాట్లు చేశామని చదవడం రాయడానికి కావలసిన నైపుణ్యాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని,పోషకాహార ఆరోగ్య సేవలు కూడా అందుతాయని తల్లిదం డ్రులకు వివరించారు . అంగన్వాడి కేంద్రాల్లో మంచి అలవాట్లు సృజనాత్మక కార్యక్రమాలు ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలు అందించబ డుతున్నాయని తెలిపారు .ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పిల్లలను తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాసె అంజలి గంగాధర్ ,ఉప సర్పంచ్ అంజనే యులు , సూపర్వైజర్ జ్యోతి,అంగన్వాడి టీచర్లు హరిత,లాల్ బి ,రేవెల్ల రాజ సులోచన ,ఆయాలు వనిత ,పాఠశాల ప్రధానోపాధ్యా యులు శ్రీనివాస్ , ఉర్దూ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ,గ్రామ కార్యదర్శి శైలజ ,వివో ఏ జయపాల ,ఆశ కార్యకర్తలు తల్లిదండ్రులు కిషోర్ బాలికలు,తదితరులు పాల్గొన్నారు.

## డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వాలని వినతి

ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండ లంలో వేసవి సెలవుల సమయంలో జనగణన తొలి దశ విధులు నిర్వ హించిన ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్లు జారీ చేయాలని కోరుతూ పి ఆర్ టి యు టి ఎస్ మండల ఉపాధ్యాయ సంఘాల నాయ కులు మండల తహసిల్దార్ బి.ఎస్.ఎస్ వరప్రసాద్ ను కలిసి మంగళ వారం వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మం డల అధ్యక్షుడు జె. అశోక్, ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వరరావు, జి ల్లా కార్యదర్శి ఈ. శ్రీధర్ కుమార్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్. మహేష్,తిరుపతి నాయక్, మండల అసోసియేట్ అధ్యక్షుడు శివ కళ్యాణ్, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ కొత్తూరి రాజ్‌కుమార్, లిం గయ్య, సభ్యులు రంజిత్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### సర్పంచ్ పెగడ తిరుమల కుమార్

ప్రజాపక్షం/ముత్తారం : ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పం చ్ పెగడ తిరుమల కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులు,నాణ్యమైన విద్యను గ్రామీణులు సద్వినియోగం చేసుకోవాలని,బడి వయసు పిల్లలందరినీ ప్రభు త్వ బడుల్లోనే చేర్పించా లని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయులు,విద్యార్థుల తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాక్సింగ్‌లో రాష్ట్రస్థాయిలో కాంస్య పతకం





ప్రజాపక్షం/గొల్లపల్లి : హైదరా బాద్ లో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీలలో జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని దమ్మన్నపేట గ్రామా నికి చెందిన జవాన్ పాదం మహేం దర్ కుమారుడు యువ బాక్సర్ పాదం సాహిత్ పటేల్ కాంస్య పథ కాన్ని గెలుచుకున్నారు .3033 కిలోల కేటగిరిలో పాల్గొన్న సాహిత్ పటేల్ అద్భుతమైన ప్రతిభ కన బరిచి కాంస్య పథకాన్ని సాధించాడు .రాష్ట్ర స్థాయి లో కాంస్య పథకం సాధించిన యువ బాక్సర్ సాహిత్ పటేల్ ను జిల్లా క్రీడా అధికారి రవి కుమార్ ,కోచ్ మహేందర్, నవీన్,బక్సింగ్ అసోసియే షన్ కార్యదర్శి గువ్వ శ్రీను,టిఆర్ఎస్ నాయకులు పాదం రాజన్న, తిరుపతి, గోవిందుల జలపతి,క్రీడాకారుడుని అభినందించారు.

## ఎమ్మెల్యే అనిల్ జాదవ్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం / బోథ్ :** బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బోథ్ మండల నాయకులు కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఆయురారోగ్యాలతో, ప్రజా సేవలో మరిన్నీ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అభివృద్ధి పథకంలో బోథ్ నియోజకవర్గాన్ని ముందుకు నడిపిస్తున్న ఎమ్మెల్యే అనీల్ జాదవ్ మరిన్నీ విజయాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమం మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అక్షరాభ్యాసం



**ప్రజాపక్షం / భైంసా :** భైంసా మండలం లోని మహాగాం ప్రాథమిక పాఠశాలలో ఈ రోజు పాఠశాలలో ఒకటవ తరగతిలో చేరిన విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాంను ఉపేంద్ర జోష్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యన్ కృష్ణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లలందరూ మంచిగా చదువుకొని చదువులమ్మ సరస్వతీ దేవి కటాక్షాలు పొందాలని దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు హరీష్, రాగిణీ, అభిషేక్, శ్రీలత, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు అందుబాటులో ఎస్‌పి

**ప్రజాపక్షం / భైంసా :** పట్టణంలోని ఎస్పీ క్యాంపు ఆఫీసులో (బుధవారం) రోజున ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటల వరకు జిల్లా ఎస్పీ జి.జానకీ షర్మిల కార్యాలయంలో ప్రజల ఫిర్యాదులు, స్వీకరించేందుకు అందుబాటులో ఉంటారు.

## భైంసా పాఠశాలలో గాయత్రీ యజ్ఞం

**ప్రజాపక్షం / భైంసా :** శ్రీ సరస్వతీ శిశుమందిర్ గుజరిగల్లి భైంసా పాఠశాలలో గాయత్రీ యజ్ఞం నిర్వహించడం జరిగింది. విద్యార్థుల పండగ వాతావరణంలో ప్రారంభమైన పాఠశాలను అలంకరించి సాంప్రదాయ బద్దంగా పూలు చల్లుతూ చిన్నారులను ఆహ్వానించడం జరిగింది. విద్యార్థులకు స్వాగతం పలికిన ఆచార్యులు, కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పురస్తు గోపాల్ కిషన్ పాఠశాల సమితీ అధ్యక్షులు శివకుమార్ బచ్చువార్ తోట రాము సహ కార్యదర్శి మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు, పెరుగు నవీన్ సభ్యులు, ఆటపాటలతో నూతన విద్యార్థులకు చిన్నారులకు అక్షరాభ్యాసం చేసి ప్రసాదాన్ని ఇచ్చి స్వాగతం పలికారు. పాఠశాల విద్యార్థులు ఆచార్యులు పాల్గొన్నారు.

# పోలీస్ విధుల్లో అంకితభావం ఉండాలి

### సిపి అంబర్ కిశోర్ ఝా



**ప్రజాపక్షం / బెల్లంపల్లి :** పోలీసులు విధుల పట్ల అంకితభావంతో ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు. మంగళవారం ఆయన బెల్లంపల్లి రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సర్కిల్ పరిధిలో రోజువారీగా నమోదవుతున్న ఫిర్యాదులు, పెండింగ్‌లో ఉన్న కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తు పురోగతికి సంబంధించిన ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను సిఐ హనుక్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేవ్ కేసుల్లో జాప్యం లేకుండా నిందితులను త్వరితగతిన అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరచాలని తెలిపారు. విచారణ సమయంలో భౌతిక సాక్ష్యాలతో పాటు సాంకేతిక ఆధారాలను వినియోగించాలని సూచించారు. నేరాల నియంత్రణ కోసం అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే తనిఖీలు నిర్వహించాలని, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన పెట్రోలింగ్ చేపట్టాలని ఆదేశించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. నేరాల నియంత్రణకు సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలను చైతన్య పరచాలని, సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు భరోసా కల్పించే విధంగా పోలీసు వ్యవస్థ పనిచేయాలని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు డయల్100కు కాల్ చేయాలని కోరారు. అనంతరం పోలీసు అధికారులతో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ తనిఖీలలో మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్, బెల్లంపల్లి రూరల్ సిఐ హనుక్, సబ్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాల పంపిణీ




**ప్రజాపక్షం / వాంకిడి :** విద్యార్థులు పుస్తకాలను సద్వినియోగం చేసుకొని చదువులో మరింత శ్రద్ధ కనబరచాలని బంబార గ్రామ సర్పంచ్ బెండారే కృష్ణాజీ పిలుపునిచ్చారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని బంబార ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధి, భవిష్యత్తు పురోగతిని దృష్టిలో ఉంచుకొని పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ కృష్ణాజీ విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా విజ్ఞానాన్ని పెంపొందించడంలో, వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని తెలిపారు. విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు అని పేర్కొన్నారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జాడే సంతోష్, వార్డు సభ్యురాలు భూరి సాలక్క, ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణ చారి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ ప్రసన్న, పిఇటి కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వెదురు సాగుతో రైతులకు అధిక లాభాలు



**ప్రజాపక్షం / వాంకిడి :** రైతులు సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారిస్తే మంచి ఆదాయం పొందవచ్చని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కోఆర్డినేటర్ సురేష్ తెలిపారు. మంగళవారం వాంకిడి మండలంలోని జంబులధరి గ్రామపంచాయతీలో వెదురు మొక్కల పెంపకంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెదురు సాగు రైతులకు దీర్ఘకాలిక ఆదాయ వనరుగా మారుతుందని, తక్కువ పెట్టుబడితో ఎక్కువకాలం లాభాలను పొందే అవకాశాలు ఉన్నాయని వివరించారు. ప్రతి రైతుకు 60 వెదురు మొక్కలను అందజేస్తామని, ఈ మొక్కలను సుమారు 15 గుంటల భూమిలో నాటుకోవాలని సూచించారు. సరైన పద్ధతిలో సంరక్షణ చేపడితే నాలుగేళ్ల వ్యవధిలో పంట కోతకు వస్తుందని తెలిపారు. వెదురుకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని, పరిశ్రమల ప్రతినిధులే నేరుగా రైతుల వద్దకు వచ్చి కొనుగోలు చేస్తారని చెప్పారు. 15 గుంటల భూమిలో సాగు చేసినా సంవత్సరానికి రూ.40 వేల నుంచి రూ.50 వేల వరకు స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ పవన్, ఐకేపీ సీసీ భీంరావ్, వీఓఏ ఆనంద్రరావు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# వేధింపులు సహించవద్దు.. షీ టీమ్స్‌ను ఆశ్రయించాలి

### షీ టీమ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఉషారాణి




**ప్రజాపక్షం / కాసిపేట :** మహిళలు ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా వెంటనే షీ టీమ్ పోలీసులను సంప్రదించాలని మంచిర్యాల జిల్లా షీ టీమ్ సబ్ ఇన్స్పెక్టర్ ఉషారాణి పిలుపునిచ్చారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, మంచిర్యాల డిసిపి భాస్కర్ పర్యవేక్షణలో మంగళవారం కాసిపేట మండలంలోని కాసిపేట గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు మహిళల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉషారాణి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసిన షీ టీమ్స్ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈవ్‌టీజింగ్, సైబర్ నేరాల నివారణ, ట్రాఫిక్ నియమాలు, టీసేఫ్ యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్100, రామగుండం షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700, మంచిర్యాల జిల్లా షీ టీమ్ నంబర్ 8712659385లకు సమాచారం అందించాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షీ టీమ్ కానిస్టేబుళ్లు సతీష్, జ్యోతి, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## యోగాతో శారీరక మానసిక ఆరోగ్యం



**ప్రజాపక్షం / వాంకిడి :** ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా శారీరక ధృడత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెరుగుతాయని యోగా గురువు సెండే రవి తెలిపారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని వాంకిడి మండలంలోని అంగన్‌వాడీ టీచర్లకు యోగాపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా అనేది కేవలం వ్యాయామ పద్ధతి మాత్రమే కాదని, అది శరీరం, మనస్సు, ఆత్మను సమతుల్యంగా ఉంచే జీవన విధానమని వివరించారు. పెరుగుతున్న ఒత్తిడి, మారుతున్న జీవన శైలి కారణంగా ఎదురవుతున్న ఆరోగ్య సమస్యల నివారణకు యోగా ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా అంగన్‌వాడీ టీచర్లు ఆరోగ్యంగా ఉంటే పిల్లలకు మంచి మార్గదర్శకులుగా నిలవగలరని చెప్పారు. అనంతరం కార్యక్రమంలో వివిధ యోగాసనాల ప్రదర్శన నిర్వహించి, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు?

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**ప్రజాపక్షం / జన్నారం :** జన్నారం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏడి ప్రభాకర్ రావు తెలిపారు. 33 కెవి, 11 కెవి విద్యుత్ లైన్లకు ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే పనులు చేపడుతున్నందున విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ పనుల నిమిత్తం విద్యుత్ నిలిపివేస్తున్నట్లు వివరించారు. సంబంధిత గ్రామాల ప్రజలు, విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## చేపలు పట్టలేక జాలర్ల ఆవేదన



**ప్రజాపక్షం / హాజీపూర్ :** హాజీపూర్ మండలం టికన్నపల్లి గ్రామంలోని కమాన్ కుంట చెరువు తామర ఆకులు, గుర్రపు డెక్కలతో పూర్తిగా కప్పుకుపోవడంతో దానిపై ఆధారపడి జీవిస్తున్న 83 మత్స్యకార కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. తామర ఆకులు, గుర్రపు డెక్కల కారణంగా చెరువులో చేప పిల్లలు మృతి చెందుతున్నాయని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. స్వ యంగా చేతులతో తామర ఆకులను తొలగిస్తున్నప్పటికీ మళ్లీ వే గంగా పెరుగుతున్నాయని వాపోయారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వానికి తాసిల్ చెల్లిస్తున్నప్పటికీ తమ సమస్యపై ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని తెలిపారు. చెరువును యాంత్రిక పద్ధతిలో శుభ్రపరిచేందుకు హైదరాబాద్ నుంచి ప్రత్యేక మిషనరీని తీసుకువచ్చి తామర ఆకులు, గుర్రపు డెక్కలను తొలగించాలని, నీటి నిర్వహణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ చెరువే తమకు జీవనాధారమని, చెరువు బతికితేనే తమ కుటుంబాలు బతుకుతాయని పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని టికన్నపల్లి మత్స్యకారులు విజ్ఞప్తి చేశారు.

## మొరం అక్రమ తవ్వకాలపై విచారణ




**ప్రజాపక్షం / ఖానాపూర్ :** ఖానాపూర్ పట్టణ పరిసరాలలో అక్రమంగా చేపట్టిన మొరం తవ్వకాలపై మంగళవారం మైనింగ్ అధికారులు, సిఐ రవీందర్, ఆర్ఐ ఆనంద్ కలిసి రెవెన్యూ, ఫారెస్ట్ శాఖల సంయుక్తంగా సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా వారు పలు విషయాలను గురించి వెల్లడించారు. ఉన్నతాధికారుల లిఖిత పూర్వక ఆదేశాల మేరకు ఈ సర్వే చేపడుతున్నామని, సర్వే ఆధారంగా విచారణ పూర్తి చేసి సంబంధిత ఉన్నతాధికారులకు నివేదిస్తామని, ప్రభుత్వ భూమిలో త్వకాలు జరిగాయా లేదా ప్రైవేటు భూమిలో తవ్వకాలు జరిగాయా అనేది తేల్చాల్సి ఉందని, ఇలాంటి తవ్వకాలు ముమ్మాటికి అక్రమమేనని, వ్యవసాయ భూముల్లో మొరం తవ్వకాలు చేపట్టినా అధికారుల అనుమతులు ఉండాలని, ఏలాంటి అక్రమాలకు పాల్పడినా చర్యలు తప్పవని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు. వారి వెంట తహసిల్దార్ సుజాత రెడ్డి, రెవెన్యూ అధికారులు తదితర అధికారులు ఉన్నారు.

# కుస్లీలో ఎస్‌పి ఆధ్వర్యంలో 'కార్డన్ సెర్చ్'

### ప్రతి పౌరుడు నేర నివారణలో భాగస్వామి కావాలిః ఎస్‌పి

**ప్రజాపక్షం / నర్సాపూర్ (జి) :** నిర్మల్ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే ధ్యేయంగా జిల్లా పోలీస్ శాఖ విస్తృత తనిఖీలు చేపట్టింది. ఇందులో భాగంగా నర్సాపూర్ (జి) మండలం కుస్లీ గ్రామంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకీ షర్మిల నేతృత్వంలో భారీ కార్డన్ సెర్చ్ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. మంగళవారం తెల్లవారుజాము నుంచే పోలీసులు గ్రామాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని ప్రతీ ఇంటా తనిఖీలు చేపట్టారు. ఈ అకస్మాత్తు సోదాల్లో సరైన పత్రాలు, ఏలాంటి అనుమతులు లేకుండా నడుపుతున్న 43 ద్విచక్ర వాహనాలతో పాటు, మరో 8 ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం సంబంధిత వాహనదారులపై నిబంధనల ప్రకారం కేసును నమోదు చేసి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక అవగాహన సదస్సులో జిల్లా ఎస్పీ డా.జి.జానకీ షర్మిల ముఖాముఖి మాట్లాడారు. సమాజంలో ప్రతి గ్రామం, ప్రతి పౌరుడు నేర నివారణలో భాగస్వామి అయినప్పుడే ప్రశాంతమైన వాతావరణం సాధ్యమవుతుందని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యంగా నేటి యువత గంజాయి వంటి ప్రాంతక మారక ద్రవ్యాలకు, అలాగే గుడుంబా, తెల్లకల్లు వంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. మత్తు పదార్థాల వాడకం వల్ల కేవలం ఆ వ్యక్తి మాత్రమే కాకుండా, వారిని నమ్ముకున్న కుటుంబాలు మరియు మొత్తం సమాజం కూడా సర్వనాశనమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. యువత ఇటువంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె పిలుపునిచ్చారు. ఇదే క్రమంలో ప్రస్తుతం సమాజంలో వేగంగా విస్తరిస్తున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. గ్రామంలో ఏలాంటి కొత్త వ్యక్తులు సంచరించినా, లేదా అనుమానాస్పద సంఘటనలు గమనించినా ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించి బాధ్యతాయుతమన పౌరులుగా నిలవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై కూడా ఎస్పీ ప్రజలకు ప్రత్యేకంగా దిశానిర్దేశం చేశారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తమ సొంత రక్షణ కోసమేనని భావించి తప్పనిసరిగా పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని, అలాగే నాలుగు చక్రాల వాహనాలు నడిపేవారు సీటుబెల్ట్ వినియోగాన్ని ఒక అలవాటుగా మార్చుకోవాలని చెప్పా రు. చాలా సందర్భాలలో మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే ఘోరమైన ప్రమాదాలు సంభవిస్తున్నాయని, దీనివల్ల ఎన్నో కుటుంబాల్లో ప్రాణనష్టం జరిగి రోడ్డున పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణ అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రజల సహకారం ఉంటేనే నేరరహిత సమాజాన్ని నిర్మించగలమని తెలిపారు. మరోవైపు నిర్మల్ జిల్లా కొత్తగా ఏర్పడిన తర్వాత తమ కుస్లీ గ్రామానికి ఒక జిల్లా ఎస్పీ స్థాయి అధికారి రావడం ఇదే మొట్ట మొదటి సారి అని గ్రామ ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. స్వయంగా ఎస్పీగారే తమ వద్దకు వచ్చి తమ సమస్యలను అడిగి తెలుసుకుంటూ, ఇన్ని విషయాలపై అవగాహన కల్పించడం పట్ల గ్రామస్థులు పోలీసు, యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ భారీ తనిఖీలు, అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకీ షర్మిలతో పాటు నిర్మల్ రూరల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, ఎస్ఐలు గణేష్, శ్రీకాంత్, రవీందర్, లింబాద్రి పెద్ద సంఖ్యలో పోలీస్ సిబ్బంది స్థానిక సర్పంచ్ వివిద విభాగాల ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వర్షం కోసం పూజలు




**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని వర్షం కోసం వరుణ దేవుడికి పూజలు, జలాభిషేకాలు చేశారు. నిర్మల్ పట్టణానికి చెందిన ఆగ్రో ఎంప్లాయిస్ అసోసియేషన్ మరియు డీలర్ కలిసి పూరవీదుల్లో భాజా భజంత్రీలతో ఊరేగింపు కొనసాగించారు. వర్షాలు బాగా పడాలని వరుణ దేవున్ని కోరుకున్నారు. వర్షాలు బాగా కురిస్తే పంటలు పండి రైతులు మరియు దేశం పచ్చగా సస్యశ్యామలంగా ఉంటుందని పేర్కొన్నారు. జూన్ సగం మాసం దాటినా ఇంకా వర్షాలు కురువక పోవడంతో అన్నదాతలు ఆవేదనతో ఉన్నారు. ఈపాటికల్లా వరుణదేవుడు కరుణించాలని పూజలు, జలాభిషేకాలు, చేయడం జరిగిందని ఆగ్రో ఎంప్లాయిస్ అసోసియేషన్, నిర్మల్ జిల్లా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వెంకన్న, ఉపాధ్యక్షులు సంజు కుమార్, కార్యదర్శులు మధు , వెంకటరమణ, శ్రీనివాస్, ఆగ్రో ఎంప్లాయిస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం / ఖానాపూర్ :** ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు వెడ్మ బొజ్జు పటేల్ జన్మదిన వేడుకలను ఖానాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానికంగా గల సిఎంరావు ఫంక్షన్ హాలులో డప్పు వాయిద్యాలతో బాణాసంచా పేల్చి ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య పుట్టినరోజు కేకులు కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. తదనంతరం పట్టణంలో గల వివిధ వార్డులలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే పాల్గొని కేకులు కట్ చేశారు. అదే విధంగా ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగిలి శంకర్, పట్టణ అధ్యక్షుడు గౌర్రె గంగాధర్, డిసిసి ఉపాధ్యక్షుడు రాజూరా సత్యం, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ అబ్లు మాజీద్, ఖానాపూర్ మున్సినల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్, ఖానాపూర్ మండలం సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రాజేందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నిర్మల్ అధికార ప్రతినిధి దొనికెని దయానంద్, ఖానాపూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు జన్నారపు శంకర్, జమాల్ పోశెట్టి, నర్సయ్య, దొనికెన సాగర్ మండలంలోని వివిద గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేయకూడదు

### కలెక్టర్ భవేశ్‌మిశ్రా

**ప్రజాపక్షం / లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని బిలోలి గ్రామంలోని అకస్మిక తనిఖీ నిర్వహించారు. అక్రమంగా ఇసుక రవాణా చేయకూడదని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, అనుమతి ఉంటేనే, ఇసుక తరలించాలని అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే జరిమానాతో పాటు వాహనాలను జప్తుచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజశేఖర్, ఎం.ఆర్.ఓ. సూర్యారావు, ఆర్.ఐ. లలిత, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఎఐ శిక్షణ తరగతులు



**ప్రజాపక్షం / భైంసా :** విద్యార్థుల్లో సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలు మేథోశక్తిని పెంపొందించేందుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల భైంసాలో కృత్రిమ మేథస్సు పై ప్రత్యేక శిక్షణా తరగతులు ఘనంగా నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, నిర్మల్, నుండి పి.స్వాతి మేడం మాస్టర్ ట్రైనర్‌గా హాజరై విద్యార్థులకు ఏఐ యొక్క ప్రాముఖ్యత వినియోగం భవిష్యత్ అవకాశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఆదునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు సమర్థవంతంగా వినియోగించుకునే విధానాలను వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డా.కె. రఘునాథ్ మాట్లాడుతూ, నేటి డిజిటల్ యుగంలో కృత్రిమ మేథస్సు అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోందని, విద్యార్థులు ఏఐ సాంకేతికతను నేర్చుకొని తమ నైపుణ్యాలను పెంపొందిచుకోవాలని సూచించారు. ఏఐను సద్వినియోగం చేసుకుంటే విద్యా ఉపాది రంగాల్లో మెరుగైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. కళాశాల ఏఐ కో ఆర్డినేటర్లు డా.కల్పన, డా.జె.ఓం ప్రకాష్, కె.దివ్య విద్యార్థులకు మార్గనిర్దేశనం చేస్తూ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.భీంరావు , డా.పవన్ కుమార్, డా.శంకర్, డా.రవికుమార్, ఏ.రాజు, డా.సంతోష్, డా.నహేదా అర్షియా సుల్తానా, వహీద్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని ఏఐపై ఆసక్తిని కనబరిచారు. రెండు రోజుల పాటు నిర్వహించిన మాస్టర్ ట్రైనర్ శిక్షణ అనంతరం విద్యార్థులకు కళాశాల కో ఆర్డినేటర్లు ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. అనంతరం జులై 1 నుండి 15 రోజుల పాటు ప్రభుత్వ పాఠశాలల్లో అన్న, అక్క మెటర్షిప్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఏఐపై అవగాహన తరగతులు నిర్వహించనున్నారు.

## స్కూలు వాహనాలు తనిఖీ



**ప్రజాపక్షం / ఖానాపూర్ :** ఖానాపూర్ పట్టణంలో మోటార్ వెహికల్ అసిస్టెంట్ ఇన్స్‌పెక్టర్ తనిఖీలు నిర్వహించారు. పట్టణంలో మంగళవారం రోజు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ అసీప్ హైమద్ పాఠశాలల స్కూల్ బస్సుల ఫిట్‌నెస్ సరిగా ఉందో లేదో అని స్కూల్ బస్సులను తనిఖీ చేశారు. పాఠశాలలు ప్రారంభమైనందున స్కూల్ బస్సుల ఫిట్‌నెస్ తప్పనిసరిగా ఉండాలని సరైన పత్రాలు కలిగి ఉండాలని ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా భద్రత పాటించాలని, ఫిట్‌నెస్ లేని సరైన పత్రాలు లేని వాహనాలు ఉంటే సీజ్ చేయడం జరుగుతుందని అలాంటి స్కూళ్లపై కఠిన చర్యలు ఉంటాయని, సరైన వాహన పత్రాలు కలిగి ఉండాలని, సరైనడ్రైవర్లను నియమించుకోవాలని, డ్రైవర్లకు హెవీ లైసెన్సులు తప్పనిసరిగా ఉండాలని పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పాఠశాలల యాజమాన్యాలు తమ వాహనాలకు ఫిట్‌నెస్‌లు చేయించుకొవాలని వారి వెంట మో టార్ వెహికల్ సిబ్బంది కైలాస్, రమణ ఉన్నారు.

## వైద్య సేవల్లో జిల్లాను ముందంజలో ఉంచుతాం

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్



**ప్రజాపక్షం / నస్పూర్ :** జిల్లాలో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల సూచికల ఆధారంగా సమీక్షలు నిర్వహించి మంచిర్యాల జిల్లాను వైద్య సేవలు అందించడంలో ముందంజలో ఉంచుతానని నూతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ తెలిపారు. మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా ఆయన మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఐఏఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం డిఎంహెచ్ఓ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రజలందరికీ మెరుగైన వైద్య ఆరోగ్య సేవలు అందించడంలో వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ముందుండాలని కోరారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల వల్ల సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు, వైద్య సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. దోమల ద్వారా వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్ల సహకారంతో ప్రజలకు వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ వైద్య సేవలు, అత్యవసర సేవలకు 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకునేలా యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. మాతా శిశు సంరక్షణ, టీకాల కార్యక్రమం, అసంక్రమణ వ్యాధులు, క్షయ వ్యాధి నియంత్రణలో ముందస్తు చర్యలు చేపడుతూ జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని, సెలవుల కొరకు ముందస్తు అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ సుధాకర్ నాయక్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ అనిల్, ఆఫీస్ సంచాలకులు విశ్వేశ్వర్ రెడ్డి, డిపిఒ ప్రశాంతి, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, జిల్లా హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మహ్మద్ రషీద్, అల్లాడి శ్రీనివాస్, నాందేవ్, కాకినాడ వెంకటేశ్వర్లు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలతోనే గుర్తింపు

### మామడ ఎంపిడిఒ గంగాసాగర్ రెడ్డి



**ప్రజాపక్షం / మామడ :** ఉద్యోగికి ఉత్తమ సేవలతో గుర్తింపు లభిస్తుందని మామడ ఎంపిడిఒ మంజులాపురం గంగాసార్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో బదిలీపై వెళ్ళిన కార్యదర్శులు రాములు, నవీన్ కుమార్, వెంకటేష్, శివ, హరీష్, అశిత, గీత రాణి శ్రావణిలకు వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడీవో మాట్లాడుతూ, బదిలీపై వెళ్తున్న కార్యదర్శులు మండలంలో చేసిన సేవలను కొనియాడారు. అనంతరం నూతనంగా మండలానికి వచ్చిన కార్యదర్శులు శివ, వినోద్, మమత, నరేష్, సునీల్‌లకు శాలువాలతో స్వాగతం పాలికారు. నూతనంగా వచ్చిన వారు కూడా అంకితభావంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో హరి కృష్ణ సీనియర్ అసిస్టెంట్ ఉపేందర్, కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## యాప్ ద్వారానే యూరియా బుకింగ్

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** రైతులకు యూరియా పంపిణీని పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం రూపొందించిన ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ విధానాన్ని నేటి నుంచి ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ రైతులు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని మొబైల్ నంబర్‌తో లాగిన్ అయి పంట వివరాలు నమోదు చేసి యూరియా బుకింగ్ చేసుకోవచ్చన్నారు. బుకింగ్ అనంతరం వచ్చే నంబర్‌ను ఎంపిక చేసుకున్న ఎరువుల విక్రయ కేంద్రంలో చూపించి యూరియా పొందవచ్చని చెప్పారు. కౌలు రైతులు ్ధతులు ఫార్మర్ ఆప్షన్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చన్నారు. రైతులకు అవసరమైన సహాయాన్ని ఏ ఈ ఓలు,డీలర్లు,సహకార సంఘాల సిబ్బంది అందిస్తారని మండల వ్యవసాయ అధికారిరాజ్‌కుమార్ తెలిపారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ



**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానాన్ని విజయవాడ ఎమ్మెల్సీ ఎండి రహుల్ల దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థాన అధికారులు, అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికారు.అనంతరం స్వామివారినీ, కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు జితేందర్ స్వామి వేద మంత్రోచ్ఛారణల మధ్య ఆశీర్వచనం అందించి,స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో టెంపుల్ సూపరిండేంట్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట–అంగన్వాడి బాట కార్యక్రమం



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోదూరు గ్రామము లో అంగన్వాడి 2 కేంద్రంలో మంగళవారం "అమ్మ మాట–అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి సీడీపీఓ పద్మ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మూడు సంవత్సరాల వయస్సు నుంచే పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపాలని, ఆరోగ్యంతో పాటు నాణ్యమైన ప్రీస్కూల్ విద్య, ఎల్ కే జి నుండి యూకేజీ వరకు ఉచిత పుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం ప్రీస్కూల్ విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శోభారాణి, అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి,భాగ్యవతి, ఈశ్వరి, ఎం.ఎల్. హెచ్.పి సౌమ్య, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు, విద్యార్థులు,తల్లులు పాల్గొన్నారు.

# రైతులందరికీ యూరియా అందించేలా చర్యలు

### మండల వ్యవసాయ అధికారి హరీష్ రావు



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని రైతులందరికీ వానకాలానికి సరిపోయే యూరియాను అందచేసేలా చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి హరీష్ రావు, మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మోర్తాడ్ మండలంలోని మొత్తం రైతుల సంఖ్య 8200, ఇప్పటి వరకు యూరియా బుకింగ్ ఆప్ ద్వారా యూరియా బుక్ చేసుకున్న రైతుల సంఖ్య 4033, మండలంలోని రైతులకు వానకాలం పంటలకు కావాల్సిన యూరియా బస్తాల సంఖ్య 5 వేలు, ఇప్పటి వరకు యూరియా బుకింగ్ ఆప్ ద్వారా రైతులు బుక్ చేసుకున్న యూరియా బస్తాలు 10, 400 వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు ఎరువుల పంపిణీ కొరకు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ విధానం అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభ దశలోనే ఉన్నది. కావున ఈ నేపథ్యంలో మోర్తాడ్ మండలంలోని రైతులు ఎరువుల లభ్యతపైన ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. మోర్తాడ్ మండలానికి సరిపడా యూరియా సరఫరా రోజువారిగా రావడం జరుగుతుందని, ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా ఇష్టమైన విధి విధానాలు, రైతుల సంఖ్య సాగు భూమి యొక్క విస్తీర్ణం పరిగణలోకి తీసుకొని యూరియాను ప్రతి రైతుకు అందించడం జరుగుతుంది. కావున రైతులు ఇప్పుడే పంటలు వేసే క్రమంలో ఉన్నాము. కాబట్టి తొందరపాటుగా యూరియా రాదని, అపోహలకు పోకుండా దశల వారిగా బుక్ చేసుకున్న యూరియాను తీసుకోవాలని వ్యవసాయ అధికారి కోరారు. మండలాన్ని ఒక యూనిట్‌గా పరిగణించి ఎరువులు బుకింగ్ చేయడం జరుగుతుందన్నారు. కావున రైతులు మండలంలోని రెండు సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియాను బుకింగ్ చేసుకోవాలని తెలియచేస్తున్నామన్నారు. పంటకు అవసరమున్న దానిని బట్టి యూరియాను బుక్ చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ వాన కాలానికి రైతులందరికీ సరిపడా యూరియా అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# శిక్షణ తరగతులు ప్రారంభం



**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శిక్షణ తరగతులను ప్రిన్సిపాల్ డాక్టర్ హెచ్. సతీష్ ప్రారంభించారు. విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవటంతో పాటు భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యారంగం, వైద్యరంగం, వ్యవసాయం, బ్యాంకింగ్ తదితర రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. విద్యార్థులు సాంకేతికతపై అవగాహన పెంపొందించుకుని నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సుమాల్, ప్రొఫెసర్ సుజాత పాల్గొని విద్యార్థులకు శిక్షణనందించారు. అనంతరం విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ వినియోగాలపై వివరించారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం సభ్యులు డాక్టర్ విమల, రాజయ్య, శైల పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# యూరియా యాప్‌ను రద్దు చేయాలి

### పెంచిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలి
### పిఏసిఎస్ చైర్మన్ అశోక్ రెడ్డి



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే రోడ్డును అనుకొని ఉన్న జాతీయ రహదారిపై మంగళవారం రైతులు బైఠాయించి ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా మోర్తాడ్ పిఏసిఎస్ చైర్మన్ బద్దం అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. రైతు సంక్షేమం ప్రభుత్వ తీరు అన్నది ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. మోర్తాడ్ మండలంలోని ఆయా గ్రామాల రైతులు ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రహదారిపై ఎండలోనే కూర్చొని ధర్నా నిర్వహించారు. యూరియా యాప్‌ను వెంటనే రద్దు చేస్తూ పెంచిన మందుల ధరలను తక్షణమే దించాలని కోరారు. అన్ని సొసైటీలలో యూరియా అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లా కలెక్టర్ రావాలని రైతులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రైతులు ఎండలో ఎంతసేపు ధర్నా నిర్వహించినప్పటికీ కలెక్టర్ రాకపోవడంతో రైతులు కన్నెర చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతులకు యూరియా అందించే స్థితిలో లేని ప్రభుత్వం పాలకులు ఎందుకు ఉన్నారని ఎద్దేవా చేశారు. రైతులు తాము సాగు చేసే పంటల ఎరువులకై నేడు ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అధికారులు గాని, ప్రజా ప్రతినిధులు గాని అధికారులు గాని రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. రైతులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్న యూరియా యాప్‌ను వెంటనే రద్దు చేసి, పాత పద్ధతిలోనే ఎరువులను అందించాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతుల సమస్యలు తలెత్తకుండా రైతుల సంక్షేమానికి కృషి చేస్తుందని పట్టం కడితే అధికారంలోకి వచ్చిన తరువాత ఎరువుల కోసం యూరియా యాప్ ఏర్పాటు చేసి రైతులను నానా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. యూరియా ఇతరత్రా ఎరువుల కోసం పలు గ్రామాల చుట్టూ, పలు పార్టీ లేజర్ దుకాణాల చుట్టు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఎరువుల కోసం ఏర్పాటు చేసిన యాప్‌ను రద్దు చేయాలని, పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలని, రైతులు పండించే ప్రతి పంటకు అవసరమయ్యే యూరియాను సరఫరా చేయాలన్నారు. ఎన్నడు లేనిది ఇవ్వాలా రైతులు యూరియా కోసం రోడ్ ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులు జాతీయ రహదారిపై మూడు గంటల పాటు బైఠాయించి, ధర్నా, రాస్తారోకో నిర్వహిస్తుంటే జిల్లా అధికారులు రానందున రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎండలో రాస్తారోకో నిర్వహిస్తున్న రైతుల వద్దకు చాలా సేపటికి మోర్తాడ్ మండల వ్యవసాయ అధికారి హరీష్ రావు, వచ్చి జిల్లా అధికారులకు సమస్యను గురించి సమస్య పరిష్కారానికి నావంతు కృషి చేస్తానని హామీనివ్వడంతో రైతులు ధర్నా, రాస్తారోకో విరమించుకున్నారు. ధర్నా, రాస్తారోకో జరుగుతున్నంత సేపు ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోవడంతో ప్రయాణీకులు చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## పుట్టినరోజు నాడే యువకుడు మృతి

**ప్రజాపక్షం / జన్నారం :** జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన యువకుడు గుండా రాకేష్ (22) పుట్టినరోజు నాడే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. మంగళవారం రాకేష్ పుట్టినరోజు కావడంతో స్నేహితులు సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత కేక్ కట్ చేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలో రాకేష్ బైక్‌పై స్నేహితుల వద్దకు వెళ్తుండగా ప్రమాదవశాత్తూ రోడ్డు పక్కనున్న డివైడర్‌ను ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు హైదరాబాదులో హోటల్ మేనేజ్‌మెంట్ విద్య అభ్యసిస్తున్నాడు. గుండా మల్లేష్, సుజాత దంపతుల పెద్ద కుమారుడైన రాకేష్ తెల్లవారితే పుట్టినరోజు జరుపుకోవాల్సి ఉండగా, అదే రోజున మృతి చెందడం తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులను తీవ్ర ఆవేదనకు గురిచేసింది. మల్లేష్ కుటుంబానికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉండగా రాకేష్ పెద్ద కుమారుడు. ఈ ఘటనతో చింతగూడ గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.

## కృత్రిమ మేధా శిక్షణ




**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులను భవిష్యత్ సాంకేతిక ప్రపంచానికి సిద్ధం చేసేందుకు బీమ్గల్ ప్రభుత్వ డిగ్రీ కళబూశాలలో నిర్వహిస్తున్న కృత్రిమ మేధా రెండు రోజుల శిక్షణ తరగతులకు మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి అధ్యాపకులను నోడల్ అధికారులుగా పంపడమైందని కళాశాల ప్రిన్సిపాల్ పెద్దన్న తెలిపారు. కళాశాల నుంచి డాక్టల్ బ్యులా, రాజయ్య వి.శేత శిక్షణలో పాల్గొన్నారు. క్షత్రియ కళాశాల అధ్యాపకులు శృతిన్ శిక్షణ ఇచ్చారు. నోడల్ అధికారులుగా కళాశాలలో శిక్ష నుంచి జూన్ 1 నుంచి ప్రభుత్వ పాఠశాలలో ఇంటర్నెట్ షిష్ నిర్వహిస్తారని తెలిపారు. విద్యార్థులు కృత్రిమ మేధా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అవగాహన తీసుకొని విద్య వృత్తి జీవితాల్లో సమర్థవంతంగా బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ పెద్దన్న కోరారు. డిగ్రీ మూడవ సంవత్సరం విద్యార్థులు శిక్షణ పూర్తి చేసుకొని పాఠశాలల్లో డిజిటల్ పాఠాలు బోధించనున్నారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ సతీష్, నోడల్ అధికారి సుమలత, శంకర్, అపర్ణ పాల్గొన్నారు.

## నాలుగేళ్ల తర్వాత తెరుచుకున్న ప్రభుత్వ పాఠశాల



**ప్రజాపక్షం /పెగడపల్లి :** మండల పరిధిలోని రాజారాంపల్లి తండాలో గత నాలుగేళ్లుగా మూతపడి ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మంగళవారం ఘనంగా పునఃప్రారంభమైంది. స్థానిక సర్పంచ్ రమేష్ నాయక్,ఎంఈఓ సులోచనలతో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ ఈ పాఠశాలను తిరిగి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మూతపడిన బడిని రేవంత్ రెడ్డి గారి ప్రజా ప్రభుత్వంలో పేదలకు ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా తిరిగి ప్రారంభించడం సంతోషకరమన్నారు. పాఠశాల నిరంతరంగా కొనసాగేలా స్థానిక గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. బడి పునఃప్రారంభానికి కృషి చేసిన సర్పంచ్, ఎంఈఓలకు గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు.ప్రహరీ గోడకు నిధుల హామీ:పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని గ్రామస్థులు కోరగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ సహకారంతో నిధులు సమకూరుస్తామని చైర్మన్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నిజామొద్దీన్, ఎంపీడీవో ప్రేమ్ సాగర్, గిర్దావర్ టి జమున,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపల్లి మహేష్, పంచాయతీ కార్యదర్శి,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పసర పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ మంగళవారం నాడు అధికారులతో కలిసి పసర పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎస్పీ స్టేషన్ లో ఐదు ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని రిసెప్షన్ సిబ్బందికి ఆదేశాలు జారి చేశారు రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ప్రజలకు వెంటనే సహాయం అందించాలి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈతనిఖీ కార్యక్రమంలో ములుగు డిఎస్పి రవీందర్ పసర సిఐ దయాకర్ ఎస్ఐ తాజుద్దీన్‌లు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు, బైక్ సీజ్

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల పరిధిలోని కొలనుపాక శివారు వాగు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను, వాటికి ఎస్కార్ట్‌గా వస్తున్న ఒక రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ మోటార్ సైకిల్‌ను నారాయణపురం గ్రామంలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కొలనుపాకకు చెందిన ట్రాక్టర్ యజమానితోపాటు ఇద్దరు డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు బచ్చన్నపేట ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం కొలనుపాక శివారు వాగు నుండి బొందుగుల గ్రామానికి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారంతో పోలీసులు నిఘా పెట్టారు. ఈ క్రమంలో నారాయణపురం గ్రామ పరిధిలో ఇసుకతో వెళ్తున్న రెండు ట్రాక్టర్లను, వాటి ముందు వెళ్తున్న బుల్లెట్ బైక్‌ను పట్టుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తున్నందుకు గాను ట్రాక్టర్ల యజమాని, డ్రైవర్లపై చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు ఎస్ఐ వివరించారు మండల పరిధిలో ఎక్కడైనా అక్రమ ఇసుక తవ్వకాలు, నిల్వలు లేదా రవాణా జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే తక్షణమే పోలీసు శాఖకు తెలియజేయాలని ఎస్ఐ కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు రహస్యంగా ఉంచబడుతాయన్నారు.

## కొడవటూర్‌లో గ్రామ పంచాయతీ అవినీతి ఆరోపణలపై విచారణ

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని కొడవటూర్ గ్రామ పంచాయితిలో 2012 నుండి 2021 వరకు జరిగినటు ఆరోపణలు ఉన్న అవినీతి అక్రమాలు, నకిలీ బిల్లుల వ్యవహారంపై జిల్లా యంత్రాంగం విచారణ చేపట్టింది. గ్రామ పంచాయితిలో జరిగిన అక్రమాలపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ గత ఐదేల్ల కాలంలో విచారణ నిర్వహించిన కొంత మంది అధికారులు హైకోర్టు, లోకాయుక్తకు తప్పుడు నివేదికలు సమర్పించారని ఫిర్యాదుదారులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఇటీవల ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు మరోసారి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ఆడిట్ అధికారి దేవేందర్, ఇంచార్జి డీపీవో వెంకట్ రెడ్డి, రఘురామ కృష్ణ, పంచాయితి కార్యదర్శి వీరస్వామి సమక్షంలో గ్రామ పంచాయితి రికార్డులు, బిల్లులు, అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలపై విచారణ నిర్వహించారు. గ్రామ పంచాయితిలో జరిగిన అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, ఫిర్యాదిదారులు కోరుతున్నారు.

### యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ టీం

## సభ్యులను అభినందించిన కలెక్టర్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ సుబేదారి, హనుమకొండలో మంగళవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం 2025– 2026 సంవత్సరంలో రక్తదాన శిబిరాల ద్వారా అత్యధికంగా (107) యూనిట్లు రక్తాన్ని సేకరించి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకటరమణారెడ్డి, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు ఈ.వీ శ్రీనివాస్ రావు జిల్లా స్థాయి ఉత్తమ ఎన్జీవో అవార్డును యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులకు అందించడం జరిగింది. తమకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి, ముఖ్యంగా రక్తదాతలకు ఈ అవార్డును అంకితం.




ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకటరమణారెడ్డి, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు ఈ.వీ శ్రీనివాస్ రావు, రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), గుల్లెపెల్లి శివ కుమార్ (రెడ్ క్రాస్), పోలీస్ కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, ఉప్పరపల్లి రాజ్ కుమార్,ఊరటి రవి కుమార్, అలువాల పృధ్వి , పల్లె రాజిరెడ్డి, మూనిగల రాము, గజ్జెల సుమన్ పాల్గొనడం జరిగింది.

## డిసిసిబి ఆధ్వర్యంలో ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యత శిబిరం

**ప్రజాపక్షం/హసనపర్తి :** వరంగల్ డీసీసీ బ్యాంక్ నూతనంగా ఏర్పాటు చేసిన హసనపర్తి శాఖ ఆధ్వర్యంలో, నాబార్డ్ ఆర్థిక సహకారంతో గంటూరుపల్లి గ్రామంలో ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యత శిబిరం (ఎఫ్ డీఎల్ సీ) విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ కస్తూరి వెంకటేష్ మాట్లాడుతూ పొదుపు ప్రాముఖ్యత, బ్యాంకు ఖాతాల వినియోగం, డిజిటల్ బ్యాంకింగ్, కేవైసీ, రీకేవైసీ నవీకరణ,పిఎం జేజేబీవై పిఎంఎస్ బీవై వంటి సామాజిక భద్రతా పథకాలు, బ్యాంకులో అందుబాటులో ఉన్న అధిక వడ్డీ డిపాజిట్ పథకాలు, లాకర్ సదుపాయం, వ్యవసాయ, వ్యవసాయేతర రుణాలపై అవగాహన కల్పించారు.అదే విధంగా రుణాలను సకాలంలో చెల్లించడం వల్ల కలిగే ప్రయోజనాలు, బకాయిలు లేదా చెల్లింపుల ఆలస్యం వల్ల సిబిల్ స్కోర్‌పై పడే ప్రభావం, భవిష్యత్తులో రుణాల మంజూరుపై ఏర్పడే ఇబ్బందుల గురించి ప్రజలకు వివరించారు.ముఖ్య అతిథులుగా గంటూరుపల్లి సర్పంచ్



చల్లా రాకేష్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి పాల్గొని గ్రామ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. హసనపర్తి పీఏసీఎస్ కార్యదర్శి సింగిరెడ్డి శ్రీనివాస్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.రైతులు, మహిళలు, యువత, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రజలు బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకొని పొదుపు అలవాటును పెంపొందించుకోవాలని, ప్రభుత్వ బీమా పథకాలలో చేరి ఆర్థిక భద్రతను పొందాలని నిర్వాహకులు సూచించారు.

## ఉపాధి హామీ పనుల్లో ఫోటో యాప్ వల్ల కూలీలకు ఇబ్బందులు

**ప్రజాపక్షం/మంగపేట:** మండలం లోని 25 గ్రామ పంచాయతీ లలో దోమేడ నిమ్మగూడెం కొత్తూరు మొట్లగూడెం బాలన్నగూడెం గ్రామాలు ముఖ్యంగా ఒక్కొక్క గ్రామ పంచాయతీ కి గ్రామానికి కూలీలు 150 నుండి 250 కూలీలు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల వద్ద తప్పనిసరి చేసిన నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ ( యన్ యం యం యస్ ) ఫోటో యాప్ వల్ల కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మారుమూల గ్రామాలు, అటవీ ప్రాంతాల్లో సెల్ టవర్ లేక సిగ్నల్ లేకపోవడంతో ఫోటోలు అప్‌లోడ్ కావడం లేదు. ఉదయం మధ్యాహ్నం రెండుసార్లు జియో ట్యాగ్ ఫోటో తీయాలి. సిగ్నల్ లేక ఫోటో పడకపోతే ఆ రోజు హాజరు పడటం లేదు. ఫోటో అప్‌లోడ్ కాకపోతే మస్టర్ రోల్ జనరేట్ కావడం లేదు. దీంతో వారం వారం రావాల్సిన కూలీ డబ్బులు నెలలు గడుస్తున్నా పడటం లేదు. చాలా



మంది మేట్ల దగ్గర స్మార్ట్‌ఫోన్లు లేవు. ఈ సమస్యలపై స్పందించిన ఉపాధి హామీ కూలీలు కూలీ పని చేసి కూడా ఫోటో పడలేదని డబ్బులు రావడం లేదు. సెల్ ఫోన్ సిగ్నల్ కోసం కొండలు, గుట్టలు ఎక్కాల్సి వస్తోంది. అధికారులు సాంకేతిక సమస్యలను దృష్టిలో పెట్టుకుని, కూలీలకు నష్టం జరగకుండా ప్రత్యామ్నాయ విధానం అమలు చేయాలని లేదా నెట్‌వర్క్ లేని ప్రాంతాలకు యాప్ నుంచి మినహాయింపు ఇవ్వాలని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గ్రామాభివృద్ధికి దోహద పడాలి

**ప్రజాపక్షం/నడికూడ:** నడికూడ మండల కేంద్రంలోని రైతు వేదికలో రెండవ రోజు వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ శేషాద్రి విచ్చేసి మాట్లాడుతూ ముందుగా నూతనంగా ఎన్నికైన పాలక వర్గ వార్డు సభ్యులందరికీ శుభాకాంక్షలు అని తెలుపుతూ,మీరు ఎన్నికై 6 నెలలు గడుస్తుంది రాబోయే 4సంవత్సరాల 6 నెలల సమయంలో మీరు ఏ విధంగా ఉండాలి గ్రామ పంచాయతీలలో ఎన్ని రకాల నిధులు ఉంటాయి అని ఏ విధంగా ఖర్చు చేయాలని, మీ యొక్క విధులు,బాధ్యతలు ఖచ్చితంగా తెలుసుకోవాలని మీ యొక్క గ్రామాలను ఆదర్శ గ్రామాలు (గ్రామ పంచాయతీ) లుగా తీర్చిదిద్దుటకు పాటుపడాలని తెలియజేశారు.15వ ఫైనాన్స్ నిధులతో పాటు 16వ ఫైనాన్స్ నిధులు కూడా



రాబోతున్నాయి వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలో ఈ శిక్షణ కార్యక్రమంలో అన్ని గ్రామాల వార్డు సభ్యులు హాజరు కావాలని మీ గ్రామ అభివృద్ధికి దోహద పడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీవో మార్గవి రెడ్డి, ట్రైనర్స్ లావుడ్య సాంబశివరావు, వలుస తిరుపతి, వేల్పుల సంతోష్, సాయబోయిన కిరణ్, వివిధ గ్రామాల వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను యువతీ యువకులు వినియోగించుకోవాలి



**ప్రజాపక్షం/మంగపేట:** ములుగు జిల్లా నిరుద్యోగ యువతి,యువకులకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క చొరవతో దాదాపు 70 ప్రైవేట్ కంపెనీలతో ములుగు మండలం ఇంచర్ల గ్రామంలోనీ ఏంఆర్ ఫంక్షన్ లో జిల్లా పోలీస్ శాఖ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా యువతకి మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్న సందర్భంగా మంగపేట మండలంలోని నిరుద్యోగ యువతి యువకులు ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు బాడీషా ఆదినారాయణ అన్నారు. మంగపేట మండల యువతకు ఉపాధి కల్పించడానికి రాష్ట్ర మంత్రి సీతక్క కృషి చేస్తున్న మంచి అవకాశాన్ని మంగపేట మండల యువతి యువకులు ఉపయోగించుకుని తల్లి తండ్రులకు బాసటగా నిలవాలని కోరారు.

## హేమాచలుని సన్నిధిలో ఎండోమెంట్ అధికారులు

**ప్రజాపక్షం/మంగపేట:** తెలంగాణలో యాదగిరి గుట్ట తర్వాత రెండవ యాదగిరి గుట్టగా పిలువబడే మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రం మల్లూరు హేమాచల గుట్టల్లో వెలసిన శైవ క్షేత్రం హేమచల శ్రీ లక్ష్మి నృసింహ స్వామి చెంచులక్ష్మి ఆదిలక్ష్మి అమ్మవార్ల దేవస్థానంలో మంగళవారం దేవాదాయ దర్మదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు దార్మిక అడ్వైజర్ గోవిందా హరి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి ని ధర్శించుకున్నారు. ముందుగా దేవస్థానం కార్యనిర్వణాధికారి యం.వీరస్వామి అలయ అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ స్వాగతం పలికారు. తరువాత వారి పేరు మీద గర్భలయంలో స్వామి వారికీ అర్చన చేసి స్వామి వారి విశిష్ఠత వివరించి చింతామణి దైతా అమ్మవార్ల మహిమలు వివరించి ఆశీర్వచనం చేసి శేష వస్త్రాలు తీర్థ ప్రసాలు ఎండోమెంట్ అధికారులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో మల్లూరు శ్రీ లక్ష్మి నృసింహ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పూజారి సమ్మయ్య ఎర్రంగారి సురేష్, అర్చకులు ఈశ్వర్ చంద్ శర్మ, పవన కుమారచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వయోవృద్ధులపై వేధింపుల నివారణకు పూనుకోవాలి



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** పెద్దవారు కుటుంబాలకు పునాదుల్లాంటి వారని వారిని గౌరవించుకోవడం, వారిని వేధింపుల నుండి కాపాడడం అందరి బాధ్యత అని గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్ అన్నారు. ప్రపంచ వయోవృద్ధులపై వేధింపుల వ్యతిరేక దినోత్సవం సంధర్భంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం భూపాలపల్లి పట్టణంలోని వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. వారి బాగోగులు అడిగితెలుసుకున్నారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం కఠిన చట్టాలు ఉన్నాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది భూక్యా రమేష్ నాయక్, వయోవృద్ధులు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్‌పై సదస్సులో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ అంబేద్కర్ భవన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ సదస్సులో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అన్ని రాజకీయ పార్టీల బూతు స్థాయి బిఎల్ ఏ లకు ఎస్ ఐ ఆర్ పై నిర్వహించిన ఈ అవగాహన సదస్సులో 51 డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున బిఎల్ఏ సభ్యులు డివిజన్ ఇంచార్జ్ డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ అద్యక్షులు నాయిని లక్ష్మి రెడ్డి, కొండా నాగరాజు మొదలైన వారు పాల్గొన్నారు.